1. రేయింబవలు మా – న్యాయము చెరిపెడి – మాయ పిశాచిని = త్రోయుమి
దూరము –బాయక భక్తుల – చేయి విడువని బహుశ్రేష్టుఁడ నీవెగా ॥యేసు॥
2. హృదయము లోకము – మది పాపము మమ్ము – సతతము శ్రమ పెట్టును
= సదయుఁడ మమ్మును – వదలక నిత్యము – మది తలపులలో – మహిమగ
నేలుమీ ॥యేసు॥
3. కాపాడుమి మమ్ము – మాపు రేపు నీ – శ్రీ పాదము లొద్దను = ఏ
పాపములును ఏలకుండగ నీ – ప్రాపునఁబెంచుము – మాపాలకుఁడవో ॥యేసు॥
4. మా కొరకై నీ – మేనును మ్రానున – మేకులతోఁగొట్టగ – మానము మహి
మలు – మనుజుల కియ్యను – భానుఁడ రాజుగ – బ్రతికిలేచితివి ॥యేసు॥
5. చెఱను చెఱనుగా – మరి పట్టుక నీవు – పరమున కరిగితివే – వరముల
నిడితివి – ధరలో నరులకు – పరముఁడ నీ దయ మరువశక్యమా ॥యేసు॥

*– గొల్లపల్లి నతానియేలు*

## 4 దేవుని యనూనత్వములు

రా – కేదారగౌళ తా – ఆది

దేవా –[1]దివ్యానంత ప్ర – భావ – [2]మాంపాహి ఘన యె – హోవా=
[3]స్థావర జంగమ – సహిత [4]నిఖిల జగ – [5]దావన పావన – భావ నిరంతర
॥ దేవా॥
1. [6]సార – కారుణ్యపారా – వారా – సర్వజ్ఞ నిర్వి – కారా – యేసు
నామావ – తారా – దీన జనోప – కారా = ఘోరమైన సం – సారటవిఁ
బడి – దారిఁ గనని ననుఁ – జేరఁబిలిచితివి ॥దేవా॥
2. [7]అక్షీ – ణ విభవానంద – మోక్ష – రాజ్య మహిమా – ధ్యక్ష – సంతత
సుజన రక్షా – కపట దుర్మనుజ – శిక్షా = [8]పక్ష విపక్ష వి – లక్షణ రహిత
క – టాక్షము నాదెస – దీక్షను నిలుపవె ॥దేవా॥

---

[1]మితిలేని దివ్య మహిమగలవాఁడా. [2]నన్ను రక్షించుము. [3]చలింపనివాటితోను చలించువాటితోను గూడుకొనిన. [4] సమస్తలోకమును. [5]రక్షింపవలెనను పరిశుద్ధభావము నిరంతరము కలవాఁడా, [6]సారమైన కరుణకు సముద్రుఁడా. [7]తరగని భాగ్యమును ఆనందమును గలవాఁడా. [8]శత్రుమిత్ర్వభావములనెడు విరుద్ధ గుణములు లేనివాడు.



3. సుంద – రాశ్చర్య [1]గుణ – బృందా –[2]బంధుర నిత్యా – నందా – సాధు
సజ్జన [3]వంద్యా – [4]ఖండిత కలుష బృందా = మంద మతిని నా –
డెందము కడుఁ దెలి – వొందఁ జేసి నీ – యందు నిలుపఁ గదె ॥దేవా॥
4. నీవు – నన్ను సృష్టించి – నావు – నా గురురాద్దేవుఁ డవు – క్రీస్తు యేసుని
– చావు – వలన నన్మనిపి – నావు = పావన జనక సు – తాత్మలతోడను
గేవల మొక్కఁడ – వై వెలిఁగెడి ప్రభు ॥దేవా॥
5. ప్రేమ స్వరూప నిత్య – క్షేమ – [5]పతిత పావన – నామ – [6]దాస లోకాబ్ధి –
సోమ సర్వేశ పరమ – ధామ = నేమ మెఱుంగని – నీచుఁడ
నధముఁడ – నోమహాత్మ దయ – తో మన్నింపవె ॥దేవా॥

*– పురుషోత్తము చౌదరి*

## 5 దైవ స్తుతి

రా – నవరోజు తా – త్రిపుట

నీతిగల యెహోవా స్తుతి మీ – యాత్మతో నర్పించుఁడి – మీయాత్మతో
నర్పించుడి దాతయౌ మన క్రీస్తు నీతిని – దాల్చుకొని సేవించుఁడి ॥నీతి॥
1. [7]చదలఁ బుడమియు రవియు జలధియు – నదులు గిరులును జక్కఁగా =
[8]సదమలంబగు దైవనామము – సర్వదా నుతిఁజేయను ॥నీతి॥
2. సర్వశక్తుని కార్యముల కీ – సర్వరాష్ట్రము లన్నియు = గర్వములు విడి
తలలు వంచుచు – నుర్విలో నుతిఁజేయను ॥నీతి॥
3. గీత [9]తాండవ వాద్యములచేఁ – బ్రీతి పరచెడు సేవతో = పాతకంబులు
పరిహరించెడు – దాతనే సేవించుఁడి ॥నీతి॥
4. పరమదూతలు నరులు పుడమిని – మొరలుబెట్టుచు దేవుని= పరము
నందున్నట్టి యేసుని – పాదములు సేవింతురు ॥నీతి॥

---

[1]గుణానమూహము కలవాఁడా. [2]దట్టమైన నిత్యానందముకలవాఁడా. [3]సమస్కరింపఁ బడదగినవాఁడా. [4]ఎంతమాత్రము పాపము లేనివాఁడా. [5]పాపులను పవిత్రపర్చువాఁడనుపేరు కలవాఁడా. [6]దానసమూహమను సముద్రమునకు చంద్రుని వంటివాఁడా. [7]ఆకాశము [8]పరిశుద్ధము. [9]నాట్యము.